సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 15 ఫిబ్రవరి 2025

# పేదలకు సీఎంఆర్ ఎఫ్ ఒక వరం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 14
మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన పిట్టల శేఖర్ ఆరోగ్య రీత్యా ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి విషయం తెలియజేయగా ఆయన ఆదేశాల మేరకు ప్రభుత్వం తరఫున అరవై వేల రూపాయల చెక్కును పంపించారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి,గ్రామస్థుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేస్తున్నారని రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైనా అనారోగ్యాల పాలైనా ఆసుపత్రిలో చేరినా ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తమకు ధైర్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, స్వామి, సురేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.





ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 14 ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం రంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సిపిఎం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికారంలోకి రాక ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీ రద్దు చేయాలి. బలవంతపు భూసేకరణ నిలిపివేసి ఫార్మాసిటీపై హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. పేదలకు ఇంటి పట్టాలుఇచ్చిన రామోజీ ఫిలిం సిటీలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల బినామీ భూమిని పేదలకు పంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలి ఎస్సీ వర్గీకరణను ఆహ్వానిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ చట్టం జనాభా ప్రకారం తీసుకురావాలన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించాలన్నారు
. దేశవ్యాప్త కుల గణన బిజెపి మోడీ ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కార్యాల భాస్కర్, సామెల్,
రామచందర్, నరసింహ్మా, కందుకూరి జగన్, జగదీష్, జిల్లా నాయకులు జంగయ్య, అలంపల్లి నరసింహ్మా, బుగ్గ రాములు, జగన్, బాలరాజ్, దేవేందర్, పెంటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సగర శంఖారావాన్ని విజయవంతం చేద్దాం



చండూర్ ఫిబ్రవరి 14 (సూర్య టుడే):
తెలంగాణ రాష్ట్ర సగర సంఘం , నాగర్ కర్నూలు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో 16 వ తారీకు ఆదివారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం జెడ్పీ గ్రౌండ్లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సగర శంఖారావానికి నల్లగొండ జిల్లా నుండి సగరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా సగర సంఘం పిలుపునిచ్చింది. మన జాతి హక్కుల కోసం ప్రతి సగరుడు పోరాటం చేయవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాల్సిన అవసరం ఉంది. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి సగరునికి పింఛన్ అందించాలి. సగర ఫెడరేషన్ ను సగర కార్పొరేషన్ గా మార్చి ఆర్థికంగా వెనుకబడిన ప్రతి సగరునికి ఆర్థికంగా చేయూత నివ్వాలి, కార్మికుల, నిర్మాణ రంగ కార్పొరేషన్ కు సగరున్నే చైర్మన్ నియమించాలి . ఇలాంటి డిమాండ్ లను నెరవేర్చుకోవడానికి మనం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావున రేపు జరుగబోయే సగర శంఖారావాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సాగర్, జిల్లా సగర సంఘం సీనియర్ నాయకులు, కల్లేట్ల పెద్ద మారయ్య సాగర్, కొలుగూరి రామకృష్ణ సాగర్, నేర్లకంటి సుధాకర్ సాగర్, పెండెం వెంకటేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# కప్పాడులో పశు వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 14
ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు గ్రామంలో పశు సంవర్ధక శాఖ అద్వర్యంలో పశువులలో వచ్చే గర్భకోశవ్యాధులకు, సాదరణవ్యాధులకు చికిత్స శిబిరం శుక్రవారం నాడు నిర్వహించారు. 100 పశువులకు నట్టల నివారణ మందులు, 30 పశువులకు గర్భికోశ వ్యాధుల చిక్సిత, 25 పశువులకు పాల దిగుబడి పెంచే మందులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ అనందరెడ్డి మాట్లాడుతు బాయిలర్, లేయర్ ఫారాల రైతులు తప్పునిసరిగా కొళ్ళపారంలో బమి సెక్యూరిటీ పాటించాలని కొరారు. అలంబిక్ పార్మ,మెక్రోవెట్ పార్మ కంపీనీల మందులను ఉచితంగా సరాఫరా చేసామన్నారు. ఈకార్యక్రమంలో వెల్మినేడు పశువైద్యాధికారి డాక్టర్ వై. ఆనందరెడ్డి, గోపాలమిత్రలు జె. జగన్, వెంకట్ రెడ్డి, సురెందెర్, సతీష్, రైతులు మహేష్, భూపాల్ రెడ్డి, జంగయ్య, మహేందర్ రెడ్డి, రాజిరెడ్డి, పోచయ్య, మెహన్ రెడ్డి, మాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేము ఎంత మందిమో మాకు అంత వాటా కావాలీ..

## - దామోదర్ యాదవ్
## -యాదవుల జనాభా గణాంకాలను ప్రకటించాలి
## -యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 14): తెలంగాణలో అత్యధికంగా యాదవులు, 50 లక్షల జనాభా కలిగిన ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ సంఖ్యను తగ్గించి చూపించిందని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అగ్రకులాల కుట్రలను తను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం భేషరుదుగా తక్షణమే తెలంగాణలోని యాదవుల జనాభా గణాంకాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో అగ్రకుల జనాభా అత్యంత తక్కువగా ఉన్న రాష్ట్రం తెలంగాణ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుటుంబ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి పూర్తి పారదర్శకతతో నిజమైన కులాలకు బీసీ కులాల వారిగా ఘనంకాల సంఖ్య బలంతో వెల్లడించాలని డిమాండ్ చేశారు. మేము ఎంత మందిమో మాకు అంత వాటా ఈ నినాదానికి నిలువెత్తు రూపం 50 లక్షల యాదవుల జనాభా తెలంగాణలో అత్యధికంగా ఉన్న జనాభా యాదవులు అని పేర్కొన్నారు. ప్రభుత్వం యాదవులను తక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు.
జనాభా నిష్పత్తిన రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీసీల సంఖ్యను తక్కువగా చూపించి వారి రాజకీయ హక్కులను విద్య ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు .ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ యాదవ్ తిరుమలేష్ యాదవ్ చెన్నకేశవులు యాదవ్ బొట్టు నర్సింగ్ యాదవ్ సాయికుమార్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



తుర్కయంజాల్, సూర్య టుడే :
ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ కౌన్సిల్ ఫ్లోర్ కోసికే ఐలయ్య బాధితుడికి అందజేశారు.మున్సిపల్ పరిధిలో ని కమ్మ గూడ కు చెందిన డి. వినయ్ అనారోగ్యం తో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందగా,ఆయన ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన నగదు రూ 54 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ%ౌ%.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, అందులో భాగంగానే పేద ప్రజలు అనారోగ్యానికి గురి అయితే ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి పేదలను ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెంకట్ రావు, కాంగ్రెస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్యాదవ్, కృష్ణారెడ్డి, సత్యంగౌడ్, హన్మంత్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబ సన్నిధిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- బాబ పల్లకి మోసిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్
- సాయిబాబ దివ్య నామంతో మారుమోగిన చేగూరు





(నందిగామ సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 14 )
నందిగామ మండలం చేగూరులో శుక్రవారం సాయినాథ దేవాలయ 16 వ వార్షికోత్సవ వే~~డుకలు ఉమ్మడి మండలాల మాజీ జెడ్పీటీసీ మా~~మిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ~~ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు.~~వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ సాయినాధుని పల్లకి సేవలో పాల్గొన్నారు. వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం, ఎం శ్రీనివాస్ గౌడ్,ఎం భాస్కర్, రాజశేఖర్ ,చేగూరు గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు, సాయిబాబ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

## -ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
## -లబ్ధిదారునికి 2.50 లక్షల ఎల్ఓసి అందజేత



యాచారం సూర్య న్యూస్( ఫిబ్రవరి 14):. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో తక్కల్లపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి పద్మ కు ప్రైవేటు వైద్య ఖర్చు ల నిమిత్తం కోసం ఎమ్మెల్యే రంగారెడ్డి చొరవతో 2.50 లక్షల ఎల్ఓసి చెక్కు ఆయన చేతుల మీదుగా అందజేశారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆర్థికంగా తోడ్పడుతుందని ఆయన తెలియజేశారు. పార్టీలకతీతంగా సేవ చేయడానికి ఎమ్మెల్యే కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల వెంకటేష్, మారేడుపల్లి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తులసి కుమార్, జంగయ్య యాదవ్, పంతం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

